Name : .................................................................................... Section : .............. Roll No : ............................

C - 13

*Government*
Telugu Reader – 4

# ANNUAL EXAMINATIONS
## (SUMMATIVE ASSESSMENT - III)

**Telugu**

**Class : 4** **Time : 2½ Hours**

**Syllabus**
Lessons : 1 – 16

School Stamp

| విద్యా ప్రమాణం | I | II | III | IV | V | VI | VII | మొత్తం గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | | |

**I. వినడం – ఆలోచించి చెప్పండి.**

**1. క్రింది చిత్రం చూడండి. దిగువన అడిగిన ప్రశ్నలకు జవాబులు చెప్పండి.**



ప్రశ్నలు :

1) చిత్రంలో ఏం జరుగుతోంది ? చిత్రాన్ని ఎక్కడ గీస్తున్నారు ? ఎందుకు ?

2) చిత్రం గీస్తున్న వ్యక్తి ఏ ఏ వస్తువులను ఉపయోగించి చిత్రాలు గీస్తున్నాడు ?

3) రకరకాల, రంగు రంగుల చిత్రాలను చూసినపుడు మీకు ఎలా అనిపిస్తుంది ? ఎందుకు ?

**2. క్రింది ప్రశ్నలకు ఆలోచించి జవాబులు చెప్పండి.**

1) ఉత్తరాలు రాసేవారి సంఖ్య బాగా తగ్గడానికి కారణాలు చెప్పండి.

2) చక్రాల కుర్చీ కథ చదివాక మీకేమనిపించిందో చెప్పండి.

3) మీరు మీ గురువుగారికి ఏయే విషయాలలో సాయపడ్డారో చెప్పండి.

4) 'జాతీయ జెండా' అనే గేయం దేని గురించి చెబుతున్నది.

**II. ధారాళంగా చదవడం – అర్థం చేసుకొని చెప్పడం. వ్రాయడం.**

**1. పిన్‌కోడ్ అంటే ఏమిటి ? పిన్‌కోడ్‌లో అంకెలు వేటిని గురించి తెలుపుతాయి ?**

**2. ఈ క్రింది పేరాను చదవండి. దీని ఆధారంగా ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.**

ఈ మానవులకు ఎంతమాత్రం దయాదాక్షిణ్యాలు లేనే లేవు. మనం వీళ్లకు నీడనిస్తున్నాం. పూలు ఇస్తున్నాం. పండ్లను ఇస్తున్నాం. ఆకులు ఇస్తున్నాం. ఆహారాన్ని ఇస్తున్నాం. ఐనా ఏమాత్రం కనికరం లేదు. మనం చిన్నగా ఉంటే చూడకుండా తొక్కుకుంటూ నడుస్తారు. ఎప్పుడైన బుద్ధిపుడితే నాటుతారు. కనీసం రోజూ నీళ్లైనా పోయరు.

మనలను కాపాడుకోవాలనే ప్రయత్నం చేయరు. మనవల్లనే కదా! ఈ భూమి అంతా పచ్చగా, అందంగా కళకళలాడుతూ చూడముచ్చటగా ఉంటుంది. తమ అవసరాలకోసం మాత్రం విచక్షణారహితంగా నరికివేస్తారు. మళ్ళీ మనలను పెంచాలని, నాటాలని ఏమాత్రం ఆలోచించడం లేదు. మనం లేకుంటే భవిష్యత్తులో వీళ్ళు ఎన్ని కష్టాలు ఎదుర్కొంటారో ! వీళ్ళను చూస్తే జాలేస్తుంది. వీళ్ళు మనలను నాటకున్నా, పెంచకున్నా, అడవుల్లో ఎదిగిన మనని రోజు రోజుకూ నరికివేస్తూ తమ ముప్పును తామే కొనితెచ్చుకుంటున్నారు. కనీసం ఈ బడిపిల్లలైనా మనగోడును వింటారేమో చూద్దాం. పిల్లలూ ! మీరైనా ఏడాదికో మొక్కను నాటండి, నీరుపోయండి, వాటిని కాపాడండి. జాగ్రత్తగా ఎంచండి. మేము పెద్దగా అయి మీకే ఉపయోగపడతాం !

1) పై మాటలు ఎవరు చెబుతున్నారు ? ఎవరిని ఉద్దేశించి చెబుతున్నారు ?

2) పై పేరాకు ఒక పేరు పెట్టండి.

3) చెట్లు ఎవరిని వేడుకుంటున్నాయి ? ఏమని వేడుకుంటున్నాయి ?

4) చెట్లు మనకు ఏ విధంగా ఉపయోగపడతాయి ?

**3. ఈ క్రింది పేరాను చదవండి. గీత గీసిన పదాలు తారుమారై ఉన్నాయి. వాటిని ఉండవల్సిన చోట ఉంచి చదవండి, వ్రాయండి.**

ఒక చవితినాడు వినాయకుడు దేవతల పూజలందుకొని చంద్రుడు వస్తున్నాడు. దారిలో వినాయకుని బాన పొట్టను చూచి పురాణాలు నవ్వాడట. దానికి కోపించిన పార్వతీదేవి చవితినాడు చంద్రుణ్ణి చూసిన వారికి పూజాక్షతలు వస్తాయని శపించింది. దానికి భయపడిన మునులు, దేవతలు తిరిగి చేయమని కోరారు. పూజచేసి నీలాపనిందలు తలపై ఎవరు చల్లుకుంటారో వారికి ఎలాంటి నీలాపనిందలు రావని చెప్పినట్లు శాపపరిహారం చెబుతున్నాయి.

## III. ఆలోచించి సొంతమాటల్లో వ్రాయడం. (స్వీయరచన)

**1. క్రింది ప్రశ్నలలో మూడింటికి జవాబులు వ్రాయండి.**

1) స్నేహం చెడిపోతే ఏమవుతుంది ?

2) పిల్లితో ఎలుకలన్నీ ఎలా యుద్ధం చేశాయి ?

3) ఉత్తరాలు ఎవరెవరికి వ్రాయవచ్చు ? ఎందుకు వ్రాస్తారు ?

4) పాప చేతిలో బొమ్మ ఎలా ఉంది ?

5) రామచిలుక చెట్లను గురించి ఏమని చెప్పింది ?

6) మంచి వాళ్ళతోనే స్నేహం ఎందుకు చేయాలి ?

**2. క్రింది వ్యాసరూప ప్రశ్నలలో రెండింటికి పది వాక్యాల్లో జవాబులు వ్రాయండి.**

1) చిలుక ఇష్టాలు ఏమిటో తెలుసుకున్నారు కదా ? మీ ఇష్టాలు ఏమిటో వ్రాయండి.

2) పోస్టాఫీసు సేవల గురించి సొంతమాటల్లో వ్రాయండి.

3) మీరు వన మహోత్సవాన్ని ఎలా జరుపుకుంటారో వ్రాయండి.

4) రామి గురించి సొంతమాటల్లో వ్రాయండి.

## IV. పదజాలం.

**1. క్రింది పట్టికలో నిలువు, అడ్డం వరుసల్లో కొన్ని పదాలు ఉన్నాయి. ఆ పదాలను వ్రాయండి. వీటిలోని కొన్ని పదాలతో వాక్యాలను పూరించండి.**

| | | | | |
|---|---|---|---|---|
| ఫ | సాం | కే | తి | క |
| లి | వ్య | వ | స్థ | కు |
| తం | రౌ | తు | ప్రా | తూ |
| సే | వ | లు | చీ | హ |
| బ | ట్వా | డా | న | లం |
| చి | రు | నా | మా | రా |
| ధి | పొ | దు | పు | క |

**2. క్రింది పదాలు ఆధారంగా అర్థవంతమైన వాక్యాలు తయారు చేయండి.**

తనకు చిన్న దౌడు వాళ్ళ రామి

పొడుగ్గా నాన్న రామి గుర్రాన్ని ఉన్నారు

కావాలి సంతోషంగా గుర్రమే ఇద్దరు తీయించేది

ఉండేవాడు గుర్రం ప్రాణం అంటే రామికి

**వాక్యాలు :**

1) ______________ 2) ______________ 3) ______________

4) ______________ 5) ______________ 6) ______________

**3. అవయవ లోపం ఉన్నవారు కొన్ని ఉపకరణాలు వాడతారు కదా ! ఎవరెవరు ఏయే ఉపకరణాన్ని వాడతారో పట్టికలో వ్రాయండి.**

| అవయవ లోపం | వాడే ఉపకరణం / వస్తువు |
|---|---|
| కళ్ళులేనివారు<br>కాళ్ళులేని, నడవలేనివారు<br>చెవులు వినిపించనివారు<br>మూగవారు | |

**4. క్రింది పదాలను ఉపయోగించి సొంతవాక్యాలు వ్రాయండి.**

1) ప్రత్యేకత : ______________ 2) కృతజ్ఞత : ______________

3) భారీకాయం : ______________

## V. సృజనాత్మకత.

**1. క్రింది వానిలో ఒకదానికి జవాబు వ్రాయండి.**

1) 'ఎవరు బాధ్యులు' అనే పాఠం ఆధారంగా చెట్లను పెంచడం, విద్యుత్తు పొదుపు, రోడ్డు, పక్షుల గురించి నినాదాలు వ్రాయండి.

2) 'ఆణిముత్యాలు' పాఠం ఆధారముగా సూక్తులు, నినాదాలు వ్రాయండి.

3) మా పాఠశాల సమస్యల గురించి ప్రధానోపాధ్యాయులకు ఉత్తరం వ్రాయండి.

**VI. ప్రశంస.**

**1. క్రింది వానిలో ఒకదానికి జవాబు వ్రాయండి.**

1) నీకు బార్బీ బొమ్మంటే చాలా ఇష్టం. ఆ బొమ్మతో ఆడుకోవాలని ఉంది. మీ ఎదురింట్లో ఉన్న సీత దగ్గర ఆ బొమ్మ ఉంది. నిన్ను ఆ బొమ్మతో ఆడడానికి రమ్మంది. నీకు చాలా సంతోషం కలిగింది. సీతకు నీవు ఏమని కృతజ్ఞతలు చెబుతావు.

2) మీరు పాఠశాలకు వెళ్తుండగా రోడ్డుపైనే కొందరు చెత్తపారబోయడం కనిపించింది. అది తప్పని అలా చేయడం సరికాదని మీరు వారికి చెప్పాలని అనుకున్నారు. వారికి వారు చేసేది తప్పని, తెలిపేలా పోస్టరు తయారు చేయండి. ప్రదర్శించండి.

3) పచ్చని చెట్లు ఉంటే ఎంతో ఆహ్లాదంగా ఉంటుంది కదా ! మరి మీ పాఠశాలలోగాని, మీ ఇండ్లలోగాని చెట్లను పెంచడానికి మీరు ఏం చేయాలో వ్రాయండి.

**VII. భాషాజ్ఞానం.**

**1. బ్రాకెట్లలో గల ప్రశ్నార్థక పదాలు చదవండి. వీటి ఆధారంగా క్రింది వాక్యాలను ప్రశ్నార్థక వాక్యాలుగా వ్రాయండి. (ఎవరు, ఏమి, ఎక్కడ)**

1) అవ్వ శిష్యులకు సూది ఇచ్చింది. జ. ____________________

2) గురువుగారి దగ్గరకు రాజభటులు వచ్చారు. జ. ____________________

3) ప్రజ్ఞ సంచులను చెత్తబుట్టలోకి పారవేసింది. జ. ____________________

**2. క్రింది వాక్యాలను చదవండి. క్రియా పదానికి ముందు విశేషణం చేర్చి వ్రాయండి.**

1) ఈశ్వర్ పరుగెత్తాడు. :

2) అభిజ్ఞ నాట్యం చేసింది. :

3) సింహం గర్జించింది. :

**3. క్రింది పేరా చదవండి. పట్టికను పూరించండి.**

పద్మ, ముంతాజ్, చంద్రిక స్నేహితురాళ్ళు. వారు తోటకు వెళ్ళారు. పచ్చని చెట్లతో తోట కళకళలాడుతుంది. అక్కడ మామిడి, జామ, సపోటా చెట్లు ఉన్నాయి. వాటిపైన అల్లరి కోతులు, తుంటరి ఉడతలు గెంతుతూ ఉన్నాయి. చంద్రిక ఒక పెద్ద కోతిని చూసింది. కోతిబావా ! నాకో మామిడిపండు ఇయ్యవా ? అని అడిగింది. అది ఒక దోరకాయ కోసి కిందకు వేసింది. అందరూ కలసి కాయను తిన్నారు. అది తియ్యతియ్యగా, పుల్లపుల్లగా చాలా బాగుంది.

| నామవాచకాలు | సర్వనామాలు | క్రియలు | విశేషణాలు |
|---|---|---|---|
| | | | |

**4. మీరు రోజూ రకరకాల పనులు చేస్తుంటారు కదా ! పనులను తెలియజేసే క్రియాపదాలు వ్రాయండి. వాటికిఅసమాపక క్రియాపదాలు వ్రాసి, వాటితో వాక్యాలు వ్రాయండి.**

ఉదా : నిద్ర లేచాను నిద్రలేచి

1)

2)

3)

★★★